PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 138 | 03 గురువారం, సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

## నదుల అనుసంధానమే అంతిమ లక్ష్యం

- ప్రతి ఎకరాకు నీళ్ళిచ్చి తెలుగుతల్లి రుణం తీర్చుకుంటా
- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి

**అనకాపల్లి, సెప్టెంబర్ 2 ( ప్రజాసీమ):**

ఏపీలో అన్ని నదులను అనుసంధానం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి తెలుగుతల్లి రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. బుధవారం ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేసి సీఎం జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఉత్తరాంధ్రకు గోదారమ్మను తీసుకువచ్చామని తెలిపారు. నదులు, వాగులు, వంకలు దాటుకుని గోదారమ్మ వచ్చిందని ప్రస్తావించారు. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా కృష్ణమ్మను తరలించి .. కరువు పీడిత మార్కాపురానికి నీళ్లిచ్చామని ఉద్ఘాటించారు. నల్లమల కొండలను చీల్చుకుని కృష్ణమ్మ వచ్చిందని అన్నారు. ఎన్నో సమస్యలను అధిగమించి గోదావరి జలాలు తీసుకువచ్చామని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ కోసం రూ.4 వేల కోట్ల ఖర్చు చేశామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రం సుభిక్షంగా మారేలా చేస్తామని తెలిపారు. ఈ జల విజయం.. ప్రజల విజయమని చెప్పుకొచ్చారు. ఆధునిక దేవాలయాలు.. ...మిగతా 2 లో...





## పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరు...

- ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వ పరిశీలన
- జలహారతి ఇచ్చి నీరు విడుదల చేసిన చంద్రబాబు

**అనకాపల్లి, సెప్టెంబర్2( ప్రజాసీమ):**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం అనకాపల్లి జిల్లాలోని పాయకరావుపేటలో పర్యటించారు. ఏరియల్ వ్యూ ద్వారా పోలవరం ఎడమ కాల్వను పరిశీలించి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేసి జలహారతి ఇచ్చారు. ముఖ్యమంత్రికి సంప్రదాయ కోలాటంతో స్వాగతం పలికారు. పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లి జిల్లాకు నీరు ఇస్తున్నందుకు సూచికగా పాయకరావుపేట వద్ద శిలాఫలకాన్ని సీఎం ఆవిష్కరించారు. కూటమి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శిలాఫలకం వద్ద సీఎం చంద్రబాబు ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఎడమ కాలువ నుంచి అనకాపల్లి జిల్లా వరకూ వచ్చిన గోదావరి జలాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు చేశారు. పాయకరావుపేట వద్ద పోలవరం ఎడమ కాలువ క్రాస్ రెగ్యులేటర్ నుంచి గోదావరి జలాలను ఉత్తరాంధ్ర జిల్లాలకు విడుదల చేశారు. ఎడమ కాల్వ ద్వారా వదిలే నీటితో నాలుగు జిల్లాల పరిధిలో 2.87 లక్షల ఎకరాలకు సాగునీరు, 9 లక్షల మందికి తాగునీరు ఇచ్చేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళిక రచించింది.



## బిసి హాస్టళ్లలో నాణ్యమైన విద్య

- విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం
- మంత్రి సవిత వెల్లడి

**విజయవాడ, సెప్టెంబర్2 ( ప్రజాసీమ):**

బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఏపీ మంత్రి సవిత వ్యాఖ్యానించారు. ఆయా హాస్టళ్లు, గురుకులాలు, వాటి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు.

...మిగతా 2 లో...



## నేపాల్‌లో మళ్లీ వర్షాలు

- ఉప్పొంగుతున్న 3 ప్రధాన నదులు

**ఖాట్మాండ్, సెప్టెంబర్2( ప్రజాసీమ):**

నేపాల్‌కు మరోసారి వరద ముప్పు పొంచి ఉంది. దేశంలోని వివిధ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా మూడు ప్రధాన నదులలో నీటి మట్టాలు డేంజర్ మార్క్‌ను దాటాయి. నేపాల్ వరద అంచనా విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం 6 గంటల సమయంలో సున్ కోషి, బుధి గండకి, మహాకాళి నదులలో నీటి మట్టాలు హెచ్చరిక స్థాయిని దాటి ప్రవహిస్తున్నాయి. దీంతో మధ్య, పశ్చిమ, తూర్పు ప్రాంతాల ప్రజలకు అధికారులు వరద హెచ్చరికలు జారీ చేశారు.

## గొల్లగుప్పలో మలేరియాతో బాలిక మృతి

- గ్రామస్థులందరికీ ఆరోగ్య పరీక్షలు చేండి
- అధికారులకు డిప్యూటి సిఎం పవన్ ఆదేశం

**అమరావతి, సెప్టెంబర్2( ప్రజాసీమ):**



పోలవరం జిల్లా ఎటపాక మండలం గొల్లగుప్పలోని గ్రామస్తులందరికీ తక్షణం వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశించారు. గ్రామస్తులకు పంపిణీ చేసిన మలేరియా మందులను ల్యాబ్‌కు పంపాలని సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేసి.. బాలిక (7) మృతి ఘటనపై ఆరా తీశారు. అలాగే ఈ ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. రెండో తరగతి చదువుతున్న బాలిక మృతిపై ఆయన విచారం వ్యక్తం చేశారు.

...మిగతా 2 లో...

## డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్

- రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసుల ఎత్తివేతకు సీఎం విజయ్ ఆదేశం
- గత డీఎంకే ప్రభుత్వ హయాంలో నమోదైన కేసులు
- సిప్‌కాట్, పరందూర్ ఎయిర్‌పోర్ట్ నిరసనకారులకు ఊరట
- ప్రజల్లో విశ్వాసం పెంచేందుకే ఈ నిర్ణయమన్న సీఎం విజయ్
- నీట్, ఎన్‌ఎల్‌సీ నిరసనకారుల కేసులపైనా కొనసాగుతున్న డిమాండ్లు



తమిళనాడులో అధికారంలోకి వచ్చిన టీవీకే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత డీఎంకే ప్రభుత్వ హయాంలో రైతులు, ఉపాధ్యాయులపై నమోదైన కేసులను పూర్తిగా ఉపసంహరించుకుంటున్నట్లు ముఖ్యమంత్రి విజయ్ అసెంబ్లీలో ప్రకటించారు. ఈ నిర్ణయం ద్వారా నిరసనకారులకు భారీ ఊరట లభించినట్లయింది. ...మిగతా 2 లో...

## వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం..

### ఆర్థిక లోటు ఉన్నా సంక్షేమం ఆపలేదు: పొంగులేటి

- వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సామాన్యుల కష్టాలు తీర్చేందుకు నిరంతరం కృషి చేశామన్న పొంగులేటి
- రైతు సంక్షేమానికి రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని వెల్లడి






## వైఎస్ వర్ధంతి సందర్భంగా నివాళులు...

### తండ్రితో అనుబంధం తలచుకుంటూ జగన్ భావోద్వేగ పోస్ట్

**అమరావతి, సెప్టెంబర్2( ప్రజాసీమ):**

డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా.. తెలుగు రాష్ట్రాల్లో ఆయన అభిమానులు, పలువురు నేతలు ఆయన్ని స్మరించుకున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ సందేశాన్ని పోస్టు చేశారు. 'మిస్ యూ ఆల్వేస్, డాడ్! యూ విల్ ఫరెవర్ బీ మై ఇన్‌స్పిరేషన్' అంటూ తండ్రిని తలచుకున్నారు.వైఎస్సార్ తనకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తారని జగన్ పేర్కొన్నారు. తండ్రితో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ.. ఆయన జ్ఞాపకాలను స్మరించారు. అంతకు ముందు.. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైఎస్ జగన్ కుటుంబ సభ్యులతో, పార్టీ కేడర్‌తో కలిసి నివాళులర్పించిన విషయం తెలిసిందే. ...మిగతా 2 లో...

## రాష్ట్రపతితో నితిన్ నబిన్ భేటీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్2( ప్రజాసీమ):**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ భేటీ అయ్యారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై ఇరువురు చర్చించినట్లు సమాచారం. ఇటీవల బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబిన్ మర్యాద పూర్వకంగా రాష్ట్రపతిని కలిసినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలను నితిన్ నబిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈరోజు నేను గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారిని మర్యాదపూర్వకంగా కలిశాను. యన సౌమ్య స్వభావం, దేశానికి చేసిన అచంచలమైన సేవ మనకు ఎంతో నేర్పుతాయి. ఆయన మార్గదర్శనం మన దేశం, సమాజం యొక్క ఉన్నతి కోసం అవిశ్రాంతంగా పనిచేయడానికి మనకు నూతన శక్తిని, స్ఫూర్తిని ఇస్తుంది.' అని నితిన్ నబిన్ రాసుకొచ్చారు.

ప్రజాసీమ

# నదుల అనపుసంధానమే అంతిమ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

సాగునీటి ప్రాజెక్టులు అని అభివర్ణించారు. నీరు ఉంటేనే భద్రత, భవిష్యత్తుపై ఓ భరోసా కల్పిస్తుందని తెలిపారు. నీరు ఉంటేనే పరిశ్రమలు.. తద్వారా ఉపాధి అవకాశాలు వస్తాయని వివరించారు. 2014లో తాము అధికారంలోకి వచ్చాక పోలవరంపై దృష్టిపెట్టామని అన్నారు. 2019 నాటికి 72 శాతం పోలవరం పనులు పూర్తిచేశామని స్పష్టం చేశారు. ప్రతి సోమవారం.. పోలవరాన్ని పర్యవేక్షించేలా మార్చామని వెల్లడించారు. 2019లో గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చిందని.. పోలవరానికి శాపమైందని ఆవేదన వ్యక్తం చేశారు. గొడ్డలి పార్టీ నిర్లక్ష్యం వల్ల దయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని ధ్వజమెత్తారు. పోలవరం నిర్వాసితులకు గొడ్డలి పార్టీ పైసా కూడా ఇవ్వలేదని సీఎం చంద్రబాబు ఆగ్రహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. పోలవరానికి శాపవిముక్త కలిగిందని వ్యాఖ్యానించారు. 2028 నాటికి మొత్తం 12 ప్రాజెక్టులు పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయని ఉద్ఘాటించారు. ఉత్తరాంధ్రకు ఎన్నో పరిశ్రమలు తీసుకువస్తున్నామని వివరించారు. ఉత్తరాంధ్రకు కంపెనీలు వస్తుంటే.. గొడ్డలి పార్టీకి అసూయగా ఉందని దుయ్యబట్టారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్రకే వలసలు వస్తారని అన్నారు. ఇకపై ఉత్తరాంధ్ర.. ఉత్తమ ఆంధ్రగా మారుతుందని నొక్కిచెప్పారు. పారిశ్రామికంగా అనకాపల్లి అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు. అనకాపల్లిని మరో రంగారెడ్డి జిల్లాగా అభివృద్ధి చేస్తామని అభిప్రాయపడ్డారు. వైసీపీ హయాంలో ఉత్తరాంధ్ర వణికిపోయిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. గొడ్డలి పార్టీ హయాంలో ఎక్కడచూసినా అరాచకాలేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఉత్తరంధ్ర ప్రాజెక్ట్‌లకు రూ.500 కోట్లు కూడా ఖర్చు చేయలేదు.. కానీ ఆ నాయకుడి విలాసాలకు రుషికొండపై రూ.500 కోట్లతో భవనం కట్టారని ధ్వజమెత్తారు. మూడు రాజధానులు అంటూ మాయమాటలు చెప్పారని ఆగ్రహించారు. ఇప్పుడు మావిగన్ అంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. విధ్వంసమే వైసీపీ విధానమని ఎద్దేవా చేశారు. గొడ్డలి పార్టీ అన్నింట్లోనూ క్రెడిట్ చోరీకి యత్నిస్తోందని ధ్వజమెత్తారు. తాము పోలవరం పూర్తిచేస్తే.. తామే కట్టామంటారేమో? అని వ్యంగ్యంగా మాట్లాడారు. అమరావతి నిర్మాణం పూర్తయితే.. తమ ఘనతే అంటారేమో? అని ఎద్దేవా చేశారు. వైసీపీ ఫేక్ రాజకీయం అలాగే ఉంటుందని సీఎం చంద్రబాబు సెటైర్లు గుప్పించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యిరోజుల పాలనపై బిఆర్ఎస్ ఛార్జ్‌షీట్...

బుధవారం రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి 1000 రోజుల దగా పాలనపై హరీశ్ రావుతో కలిసి తెలంగాణ భవన్‌లో షార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎటు చూసినా విధ్వంసం, వికృతం. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదు.. ఇది పీడన. జలద్రోహం చేస్తున్న జలగల పాలన. ఈ శతాబ్దపు అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో. పేదల భూములు నిషేధిత జాబితాలో పెట్టి 30శాతం కమిషన్లు తీసుకుంటున్నారు. అభివృద్ధి పనులు చేయకున్నా.. రాష్ట్ర ప్రభుత్వం 4.50లక్షల కోట్ల అప్పులు చేసింది. కాంగ్రెస్ అసమర్థత ప్రొ మ్యాక్స్, అవినీతి అల్ట్రామ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారుచేసింది. రూ.50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని.. రూ.20వేల కోట్లు చేశారు. రుణమాఫీ చేస్తామని.. సీఎం రేవంత్‌రెడ్డి దేవుళ్ల మీద ఒట్టుపెట్టారు. మాఫీ చేయకుండానే.. 70శాతం మంది రైతులకు కుచ్చుటోపీ పెట్టారు. తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా కేసీఆర్ మారిస్తే.. కాంగ్రెస్ నాశనం చేసింది. రాష్ట్రంలో దరిద్రం దండయాత్ర మొదలుపెట్టి వెయ్యి రోజులు అయింది. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో సీఎం, మంత్రులు కొట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పాలనలో ఢిల్లీకి మూటలు.. పదవుల కోసం కీచులాటలు తప్ప ఏం లేదు. రైతుబంధు బంద్ అయ్యింది.. రాహుల్ బంధు మొదలైంది. గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరిగితే మిమ్మల్ని వదిలిపెట్టం. కాళేశ్వరం మీద కక్షకట్టి.. రైతులను శిక్షిస్తున్నారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ కోసం నిధులు భారీగా ఖర్చు చేస్తారు. కానీ, రైతులకు నీళ్లు ఇచ్చేందుకు మాత్రం డబ్బులు ఖర్చు పెట్టరు. కాంగ్రెస్ వచ్చిన ఏడాదిలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. జాబ్ క్యాలెండర్ పేరిట.. జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారు. ఢిల్లీలో రాహుల్ జెన్ జీని వెంటపెట్టుకొని.. ప్రజాస్వామ్యమని కొటేషన్లు చెబుతున్నారు. తెలంగాణలో మాత్రం నిరుద్యోగులపై దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు సీనియర్ నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఎంగిలి విస్తరాకుల దగ్గర కుక్కలు కొట్టుకున్నట్లు.. రాష్ట్ర సంపాదన కోసం మంత్రులు, ముఖ్యమంత్రి తన్నుకున్నారు. ప్రజా పాలన కాదు వెయ్యి రోజుల శని పాలన అన్నారు. వెయ్యి రోజులుగా ప్రజలకు నరకం చూపిస్తున్నారు. ఆర్థిక, సామాజిక విధ్వంసం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్వచించరు. జల ద్రోహం చేస్తున్న జలగల పాలన అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ గురువుగారికి దక్షిణగా కృష్ణా, గోదావరి నీళ్లు ఇస్తున్నాడు. అందాల పోటీలకు పెట్టిన ఖర్చులో పదో వంతు ఖర్చు చేస్తే కాఫర్ డ్యాం కట్టి నీళ్లు ఇయ్యొచ్చని ఇంజిర్లు చెప్పారు. వారికి బెల్లు ట్రీట్‌మెంట్ ఉంటుందని భయపెట్టారన్నారు. ఎస్ఎల్‌బీసీ కుప్పకూల్చినా, చెక్కు డ్యాంలు కూలినా బీజేపీ, ఎన్‌డీఎస్ఏ నోరు తెరువదు. జీఆర్ఎంబీలో తెలంగాణ ప్రాజెక్టులు రద్దు చేయాలని ఎజెండా పెడితే పారిపోతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు మోచేయి నీళ్లు తాగే అధికారి ఆదిత్య నాద్ దాస్ ను సలహాదా రుగా పెడితే తెలంగాణకు నీళ్లు ఎలా వస్తాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూములను కొల్లగొడుతున్నారు. రూ.50 వేల కోట్లతో రుణమాఫీ చేస్తామని రూ.20 కోట్లతో ముగించారని మండిపడ్డారు. నీళ్లు అడిగితే కోసి రక్తం చల్లమన్నారు. యూరియా అడిగిన రైతులపై లాఠీ చార్జి చేశారు. కాళేశ్వరంపై కక్ష రైతన్నకు శిక్ష, మోటర్లుకు మీటర్లు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుబంధు బందు అయింది. రాహుల్ బంధ్ చాలయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగున్నర కోట్ల అప్పు చేశారు. రియల్ ఎస్టేట్ కుప్ప కూలింది. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పుడున్నది అచ్చ కాంగ్రెస్ కాదు, పచ్చ కాంగ్రెస్ కాదు, లుచ్చ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అసలైన కాంగ్రెస్ లేదని తెలంగాణ సమాజాం అనుకుంటుందన్నారు. మొదటి నుంచి వారికి కాకుండా మధ్యలో వచ్చిన వారికి అందలం ఎక్కించార న్నారు. పార్టీ కోసం పని చేసిన వారిని విస్మరించారన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ఈ శతాబ్దం అతి పెద్ద మోసం కాగ్రెంస్ మోనిఫెస్టో అని విమర్శించారు.

# వైఎస్ వర్ధంతి సందర్భంగా నివాళులు...

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వ్యక్తి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన ఆయన.. ప్రజల మనసుల్లో 'వైఎస్సార్'ను చిరస్థాయిగా నిలబెట్టింది. అయితే 2009 సెప్టెంబర్ 2న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన కన్నుమూశారు. ఆయన మృతికి నేటితో పదిహేడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వైఎస్సార్‌ను స్మరించుకుంటూ తెలుగు రాష్ట్రాల్లో నివాళులర్పిస్తున్నారు. ఇటు వైఎస్సార్ వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. ఆయన అడుగుజాడల్లోనే సంక్షేమానికి పెద్దపీట వేశారు. తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ ఏపీకి ముఖ్యమంత్రిగా పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థులు, వివిధ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారు.

# సీపీఆర్‌తో వ్యక్తి ప్రాణాలు కాపాడిన వైద్య దంపతులు

**ప్రజాసీమ, మంచిర్యాల :**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలోని గర్మిళ్ల ప్రాంతంలో మల్లేష్ అనే వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా ఆకస్మికంగా గుండెనొప్పి రావడంతో కుప్పకూలిపోయారు అదే సమయంలో ఆయన వెనుక కారులో వస్తున్న వైద్య దంపతులు డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్ డాక్టర్ సునీత వెంటనే స్పందించి సీపీఆర్ చేసి మల్లేష్ ప్రాణాలను కాపాడారు.సకాలంలో స్పందించి నిండు ప్రాణాన్ని నిలబెట్టిన వైద్య దంపతుల మానవత్వం చాలా గొప్పదని అందరు ప్రశంశించారు అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ఎంత కీలకమో సమాజానికి తెలియజేసిన సంఘటనగా ఇది నిలిచింది.ఈ సందర్భంగా వైద్య దంపతులను బీజేపీ కార్పొరేటర్లు ముఖేష్ గౌడ్ కస్తూరి నాగరాజు బోట్ల అనిత--సత్యం అభినందించి ఘనంగా సత్కరించారు.




# డీఎంకే హయాంలోని ఆ కేసులన్నీ వాపస్

మొదటిపేజీ తరువాయి

2021 మే నుంచి 2026 మధ్య కాలంలో అప్పటి ఎం.కె. స్టాలిన్ ప్రభుత్వం సిప్‌కాట్ పారిశ్రామిక వాడ, పరందూర్ విమానాశ్రయం వంటి ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా నిరసనలు తెలిపిన వారిపై అమానుషంగా వ్యవహరించిందని విజయ్ విమర్శించారు. ఆ సమయంలో రైతులు, ఉపాధ్యాయులపై పలు కేసులు నమోదు చేశారని, అవి ఇప్పటికీ పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రజల న్యాయమైన డిమాండ్లకు తమ ప్రభుత్వం అండగా నిలుస్తుందని విజయ్ స్పష్టం చేశారు. కేసుల ఎత్తివేత నిర్ణయం ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా, 'నీట్'కు వ్యతిరేకంగా నిరసన తెలిపిన విద్యార్థులపై కేసులను ఉపసంహరించుకోవాలని సీపీఐ, ఎన్ఎల్‌సీ ఆందోళనకారులపై కేసులను రద్దు చేయాలని పీఎంకే పార్టీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. అయితే, ఈ డిమాండ్లపై టీవీకే ప్రభుత్వం నుంచి ఇంకా ఎటువంటి స్పందన రాలేదు.

# ఘనంగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**ప్రజాసీమ, గోదావరిఖని :**

స్థానిక కళ్యాణ్ నగర్ లోని అజయ్ డెంటల్ హాస్పిటల్ లో డాక్టర్ అజయ్ ఆధ్వర్యంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన పురస్కరించుకొని పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 55వ జన్మదినం కేకును కట్ చేసి సీట్ల పంపిణీ నిర్వహించడం జరిగింది జరిగింది అనంతరం డాక్టర్ అజయ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా ఈరోజు దంత సమస్యలు ఉన్నవారికి ఉచితంగా ట్రీట్మెంట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... చాలా సంవత్సరాలుగా ప్రాంతంలో అభిమానులు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారు ఇక పెద్ద మొత్తంలో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ అభిమానులకు వారు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అధ్యక్షులు కార్పొరేటర్ గట్ల రమేష్, నెల కంటి రాము, ఫ్యాన్స్ కో ఆర్గనైజర్ గాంధీ, రోడ్డ శ్రీనివాస్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసారపు రాకేష్, గుండబోయిన అర్జున్ కుమార్, గుండబోయిన అజయ్ కుమార్, మెరిమిడి రాకేష్, ప్రశాంత్, సంజయ్, సంతోష్, అంజి, వినయ్, వెంకటేష్, కృష్ణ, దాముక పవన్, దినేష్, తదితరులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నేపాల్‌లో మళ్లీ వర్షాలు

మొదటిపేజీ తరువాయి

లామ్‌జంగ్ జిల్లాలోని మార్శ్యాంగ్డి నదిలో కూడా నీటి మట్టం మంగళవారం అర్ధరాత్రి డేంజర్ మార్క్ దాటిందని అధికారులు వెల్లడించారు. ముంపు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ సూచించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో నిరంతరం వర్షాలు కురుస్తుండడంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోంది. బుధవారం నాటికి నేపాల్, టిబెట్‌లలో కలిపి మరణాల సంఖ్య 1,130కి పెరిగింది. ఇప్పటి వరకు 1,113 మృతదేహాలకు పోస్ట్‌మార్టం.. చట్టపరమైన గుర్తింపు ప్రక్రియలు పూర్తయ్యాయని అధికారులు వెల్లడించారు. 95 మృతదేహాలను బంధువులకు అప్పగించామన్నారు. గుర్తింపులేని 911 మృతదేహాల వివరాలను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశామన్నారు. ఇప్పటి వరకు 6,541 మందిని రక్షించగా..4,858 మంది గల్లంతయ్యారు. 7,912 మంది సిబ్బంది గాలింపు చర్యల్లో పాల్గొంటున్నారు.

# బిసి హాస్టళ్లలో నాణ్యమైన విద్య

మొదటిపేజీ తరువాయి

విజయవాడలోని గుణదల బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో శానిటరీ కిట్లను మంత్రి సవిత బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లిఖార్జున, ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినుల వినతి మేరకు గుణదల హాస్టల్‌లో గ్రంథాలయం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు. బీసీ హాస్టళ్లలో 1,200 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీవ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లకు రూ.6 కోట్ల విలువైన శానిటరీ కిట్లు అందజేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఒక్కో కిట్‌లో 11 రకాల వస్తువులు ఉంటాయని వివరించారు. ఇప్పటికే బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో దోమ తెరలు ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల రక్షణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మెనూ సక్రమంగా అమలు చేసేలా 142 మంది కుక్‌లు, కమాటీలను నియమించామని తెలిపారు. ఇంటిని మైమరిపించేలా హాస్టళ్లు, గురుకులాల్లో వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. వచ్చే పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో ఈ ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని అన్నారు. బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్యా, వసతి అందిస్తున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన ప్రజా రంజకం..

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... తమ ప్రజా పాలనలో సామాన్యుల కష్టాలను తీర్చడానికే నిరంతరం కృషి చేశామని అన్నారు. రాష్ట్రంలో తీవ్ర ఆర్థిక సంక్షోభం, గత ప్రభుత్వ అప్పుల భారం ఉన్నప్పటికీ, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని ఆపకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో కేసీఆర్ 'వరి వేస్తే ఉరే' అన్నారని, కానీ తమ ప్రభుత్వం రాగానే వరి సాగుకు మద్దతుగా రూ.500 బోనస్ అందిస్తూ, వరి ఉత్పత్తిలో తెలంగాణను దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని గుర్తుచేశారు. రైతు సంక్షేమానికై ఇప్పటికే రూ.1.76 లక్షల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్-1 ప్రశ్నాపత్రాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8.21 లక్షల కోట్లకు పైగా అప్పులు, నిలిచిపోయిన బకాయిలు, సర్పంచ్‌ల బకాయిలతో పాటు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ నిధులను కూడా తమ ప్రభుత్వమే చెల్లిస్తోందని పేర్కొన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండేళ్లలోనే కొత్తగా 15 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలోనే మరో 3 లక్షల మందికి కొత్తగా వితంతు, వృద్ధాప్య పింఛన్లు అందజేయబోతున్నామని ప్రకటించారు. కేటీఆర్ హద్దులు మీరి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సంస్కారహీనంగా మాట్లాడితే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్షమించరని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు ధరణి పేరుతో కొల్లగొట్టిన భూములు, ఆస్తులపై విచారణ జరుగుతోందని, 22ఏ భూములపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. నిజమైన ప్రతిపక్ష హోదాకు కేసీఆర్ పూర్తిగా అనర్హుడని విమర్శించారు.

# గొల్లగుప్పలో మలేరియాతో బాలిక మృతి

మొదటిపేజీ తరువాయి

బాలిక కుటుంబానికి ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో ప్రత్యేక వైద్య బృందంతో పర్యవేక్షణ కొనసాగుతోందని డిప్యూటీ సీఎంకు జిల్లా కలెక్టర్ వివరించారు. మలేరియా నివారణ కోసం మాత్రలు తీసుకున్న 53 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనలో పలువురు అనారోగ్యం బారిన పడ్డారు. దీంతో తెలంగాణలోని భద్రాచలంతోపాటు లక్ష్మీపురంలో వారంతా చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. అలాగే ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని ఆదేశించిన సంగతి తెలిసిందే.గొల్లగుప్పలో 74 మందికి మలేరియా నివారణ కోసం క్లోరోక్విన్ ట్యా÷-లబెట్లు పంపిణీ చేశారు. వీటి వల్ల పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఈ ట్యా÷-లబెట్ వికటించి.. విద్యార్థి జమున (7) మృతి చెందిన సంగతి తెలిసిందే.

# విద్యార్థి సమస్యలపై సమరశంఖం

**పీలేరులో ABVP నూతన టౌన్ కమిటీ ఏర్పాటు..**

**విద్యార్థి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తాం: నూతన కార్యవర్గం.**

**పీలేరు ప్రజాసీమ :**

విద్యార్థుల సమస్యల పరిష్కారం, విద్యార్థి హక్కుల పరిరక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాల పెంపొందింపే లక్ష్యంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ABVP) పీలేరు టౌన్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలో జరిగిన కార్యక్రమంలో నూతన కమిటీని ప్రకటించారు.విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ABVP పీలేరు టౌన్ నూతన కమిటీ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంతో పాటు విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని నిర్ణయించింది. విద్యార్థులకు అందాల్సిన మౌలిక సదుపాయాలు, విద్యా అవకాశాలు, ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి మార్గదర్శకత్వం అందిస్తున్న G. దామోదర రాజు మరియు అన్నమయ్య జిల్లా ప్రముఖ్ మలసాని ఆంజనేయ రెడ్డి సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు. విద్యార్థి లోకాన్ని ఏకం చేస్తూ పీలేరు పట్టణంలో ABVPను మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

నూతన కార్యవర్గం వివరాలు టౌన్ ప్రెసిడెంట్: G. దామోదర రాజు

టౌన్ సెక్రటరీ: తాటిపర్తి రెడ్డి మోహన్.టౌన్ వైస్ ప్రెసిడెంట్లు:- G. విజయ్ కుమార్

- P. అజయ్ - టౌన్ జాయింట్ సెక్రటరీలు:- మోహన్ నాయుడు - మాలే నితీష్

- ప్రత్యేక విభాగాల కన్వీనర్లు:- SFD కన్వీనర్: V. బాలాచారి- SFS కన్వీనర్: భయగానంద్ - ఖేలో భారత్ కన్వీనర్: K. యజ్ఞేష్ - సోషల్ మీడియా కన్వీనర్: K. వివేక్- సోషల్ మీడియా కో-కన్వీనర్: షేక్ అఫ్జల్,టౌన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు:

P. హర్షవర్ధన్, V. పునీత్ రెడ్డి, S. ఇర్ఫాన్, K. నాగ చైతన్య, వంశీ.నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, విద్యార్థుల సమస్యలను తమ సమస్యలుగా భావించి వాటి పరిష్కారం కోసం ముందుండి పోరాడుతామని తెలిపారు. విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైన సందర్భాల్లో ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు.పీలేరు పట్టణంలో విద్యార్థి శక్తిని మరింత సంఘటితం చేసి, విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తూ దేశభక్తి, సామాజిక బాధ్యత, సేవాభావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు.



# ఎమ్మెల్యే అరవ శ్రీధర్ సమక్షంలో పార్టీలో చేరిన ఆనందల రవి

**చిట్వేలి ప్రజాసీమ**

చిట్వేలి గ్రామపంచాయతీలో నూతన ఉత్సాహం జనసైనికుల్లో బుధవారం, చోటుచేసుకుంది. చిట్వేలి గ్రామానికి చెందిన సత్యమ్మ వీధి, లో నివాసం ఉంటున్న ఆనందల కుటుంబాలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ,పుట్టినరోజు సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో ఆనందల రవి, ఆయనకు సంబంధించిన కుటుంబాలు జనసేన పార్టీలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, సమక్షంలో పార్టీలో చేరారు. చిట్వేలి గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్యమ్మ వీధి, లో ఉన్న కుటుంబాలు కీలకంగా వ్యవహరిస్తారని అంటూ ఉంటారు. ఈ తరుణంలో జనసేనలోకి ఆనందల కుటుంబాలు రావడంతో జనసైనికుల్లో కూడా నూతన ఉత్సాహం నెలకొంది. యువకుడు పట్టుదలకు ముందుకు వెళ్లే తత్వం ఉన్న ఆనందల రవి, పార్టీలో చేరినందుకు ఆయనతోపాటు ఆ ప్రాంతంలో ఉన్న ఆ కుటుంబాలను జనసేన పార్టీలోకి తీసుకువచ్చేందుకు చిట్వేలి మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ, ప్రత్యేక చొరవ చూపినట్లు సమాచారం. ఆయన పార్టీలో చేరడంతో సందడి వాతావరణం నెలకొంది. యువత ముందు వరుసలో నిలిచి ఆయనతోపాటు జనసేన పార్టీ కండువాలను కప్పుకొని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలలో వెల్లువెత్తిన సేవా కార్యక్రమాలు

**ఆయన పుట్టినరోజు అంటే మాకు పండుగే పండుగ**

**మాదాసు నరసింహ, పురం సురేష్**

**చిట్వేలి ప్రజాసీమ**





ఎంత అభిమానం గుండెల్లో ఆరాధ్య దైవంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న జనసేన నాయకుల గుండెచప్పుడు. ఆయన నిజాయితీ, ఆయన ఆశయాలు, ఆయన సేవ స్ఫూర్తి జనసేన సైనికుల్లో గుండెల్లో నిలిచిపోయిన మహా నాయకుడు ఆయనే మన జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జన్మదిన వేడుకలకు చిట్వేలి మండలం నుండి భారీగా రైల్వే కోడూరు లో నిర్వహిస్తున్న వేడుకలకు జనసైనికుల్లో నూతన ఉత్సాహం నింపుతూ పవన్ కళ్యాణ్ ,స్ఫూర్తితో ఆయన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిపించడం ఆ వేడుకలకు చిట్వేలి మండలం నుండి జనసైనికులు వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిట్వేలి మండల జనసేన నాయకులు మాదాసు నరసింహ, తిమ్మాయపాలెం జనసేన నాయకులు పురం సురేష్, వెల్లడించారు. బుధవారం, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జన్మదిన వేడుకలు సందర్భంగా చిట్వేలి నుండి భారీగా జనసైనికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల గుండెచప్పుడు పవన్ కళ్యాణ్, అని అన్నారు. గిరిజన గుండెల్లో నాటుకుపోయిన వ్యక్తి మన ఉప ముఖ్యమంత్రి అని వెల్లడించారు. అటువంటి మహనీయుడు ఆయన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం, అన్నదానాలు, రైతులకు భరోసా ఆర్థిక సహాయం, పారిశుద్ధ్య కార్మికులకు సహకారం పలు సేవా కార్యక్రమాలు తో పాటు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అన్న సిద్ధాంతాన్ని మొదలుపెట్టిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అడుగుజాడల్లో భారీగా చెట్లు నాటే కార్యక్రమం కూడా ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తాతంశెట్టి నాగేంద్ర, జన సైనికులను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. రక్తదానంతో మరొకరికి ప్రాణదానంగా రక్తదాన శిబిరం జరిగిందన్నారు. అడుగడుగున పవన్ కళ్యాణ్, జన్మదిన వేడుకలు జరిగాయని జనసైనికుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిందన్నారు. యొక్క వేడుకల విజయోత్సవం ప్రతి ఒక్క జన సైనికుడికి అంకితం అని వారు వెల్లడించారు.

# 17 ఏళ్లైనా ప్రజల గుండెల్లోనే వైఎస్ఆర్.

**- నాన్నే నా స్ఫూర్తి.. అంటూ వైఎస్ జగన్ భావోద్వేగ ట్వీట్**

**- తల్లి విజయమ్మ, సతిమణి భారతీతో కలిసి దివంగత నేతకు నివాళులు**







**వేంపల్లె ప్రజాసీమ:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 17 ఏళ్లైనా ప్రజల గుండెల్లోనే వైఎస్ఆర్ నిలిచిపోయారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సువర్ణపాలన అందించిన దివంగత నేత డా.వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా తనయుడు, వైఎస్ఆర్సిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాన్నే నా స్ఫూర్తి అంటూ భావోద్వేగమై తండ్రిని తలుచుకున్నారు. ఆ మహానేత 17వ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, సతిమణి భారతీతో కలిసి ఆయన సమాధికి ఘన నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులు, వైఎస్ఆర్ అభిమానులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తల మధ్య ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఎన్నో విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టి.. ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందేలా ఆయన పాలన కొనసాగిందని గుర్తు చేసుకున్నారు. సంక్షేమ, అభివృద్ధి ద్వారా పేదల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్ నిలిచారంటూ.. భావోద్వేగం అయ్యారు. అనంతరం ఘాట్ ప్రాంగణంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏపీ అభివృద్ధిలో పవన్ కళ్యాణ్ పాత్ర క్రియాశీలకం

**- జయభవ్య ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు**

**- ప్రత్యేక పూజలు,పలు సేవాకార్యక్రమాలు**

**మదనపల్లె (ప్రజాసీమ) :**

ప్రజా శ్రేయస్సుపై పరితపించే నాయకుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని మదనపల్లి జనసేన వీరమహిళ జయభవ్య పేర్కొన్నారు.బుధవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజుని పురస్కరించుకొని మంజు నాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.అనంతరం కొండామర్రిపల్లి పంచాయతీ సచివాలయ సిబ్బంది వస్త్రాలు,స్వీట్లు పంపిణీ చేశారు.



అదేవిధంగా చైతన్య సర్వీస్ సొసైటీ సంస్థకు నిత్యావసర సరుకులు అంద జేశారు.ఈ సందర్భంగా జయభవ్య మాట్లాడుతూ అవినీతి రహిత పాలనే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించారన్నారు.తాను నమ్మిన సిద్ధాంతాలతో విలువలు,నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తున్నారన్నారు.2024



శాసనసభ ఎన్నికలలో కూటమి విజయంలో జనసేనాని క్రీయాశీలకపాత్ర పోషించారని కొనియాడారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలయికలో ఏపీ సర్వతోముకాభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు.డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు.

# పీలేరులో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**కలప రవి, బెజవాడ దినేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ..**

**ప్రత్యేక పూజలు.. విద్యార్థులు, వికలాంగులకు విద్యా సామగ్రి పంపిణీ.. అన్నదానం..**

**పీలేరు ప్రజాసీమ :**

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పీలేరులో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి, పీలేరు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బెజవాడ దినేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు, భారీ బైక్ ర్యాలీ, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.ఉదయం 6 గంటలకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆలయానికి చేరుకుని పవన్ కళ్యాణ్ పేరున ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు.ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, వికలాంగులకు సేవా కార్యక్రమాలు జన్మదిన వేడుకల్లో భాగంగా పీలేరులోని భవిత పాఠశాలలో వికలాంగులు, విద్యార్థులకు ప్లేట్లు, పెన్నులు, పుస్తకాలు, బాక్సులు, పెన్సిళ్లు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాన్ని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కలప రవి ఆధ్వర్యంలో నిర్వహించారు.విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందజేయడం ద్వారా జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు. పీలేరు పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ అనంతరం పీలేరు పెట్రోల్ బంక్ నుంచి మార్కెట్ యార్డు వరకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో ర్యాలీలో పాల్గొని పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జనసేన జెండాలతో పీలేరు పురవీధుల్లో ర్యాలీ ఉత్సాహంగా సాగింది.ఎల్‌ఈడీ వాల్‌పై ప్రత్యక్ష ప్రసారం వీక్షణ అనంతరం పీలేరు మార్కెట్ యార్డులో ప్రత్యేకంగా ఎల్‌ఈడీ వాల్ ఏర్పాటు చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల ప్రత్యక్ష ప్రసారాన్ని జనసేన నాయకులు, కార్యకర్తలు కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలు, ప్రజా సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. పీలేరు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కలప రవి, పీలేరు మండల అధ్యక్షులు మోహనకృష్ణ, మండల ఉపాధ్యక్షులు గురు మోహన్, మండల ప్రధాన కార్యదర్శి గజేంద్ర, ప్రధాన కార్యదర్శి ధనశేఖర్, కార్యదర్శులు రాజేష్, షఫీ, కామిశెట్టి సుధాకర్, నరేష్, మోకాటి సుబ్బయ్య, గాలి మహేష్, నక్కా గోపి, కోల్‌కోల్ విజయ్ కుమార్, బెజవాడ భాస్కర్, తోట బాలాజీ, మున్నా, రాఘవ, దీపాని ప్రభాకర్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రజాసీమ

# కోట్లాది ప్రజల గుండెల్లో ఎన్నటికీ చెరగని స్థానం వైఎస్ఆర్ ది

## - ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

## - ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద నివాళులు





**వేంపల్లె ప్రజాసీమ:**

కోట్లాదిమంది తెలుగు ప్రజల గుండెల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ది ఎన్నటికీ చెరగని స్థానమని ఏపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. బుధవారం దివంగత నేత డా.వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్ వద్ద తల్లి విజయమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి నమస్కరించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డా.వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ పథకాలు నేటికీ చెరపని ముద్ర అని దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే అధ్యాయమని పేర్కొన్నారు. పేదలకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందించిన మహత్తర పథకం ఆరోగ్యశ్రీ, కోట్లాదిమంది పేద బిడ్డలకు ఉచిత విద్యను అందించి చదువులకు బరోసా కల్పించిన పథకం ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్ ద్వారా రైతు సంక్షేమానికి, జలయజ్ఞంతో సాగునీటి రంగానికి సరికొత్త నడక నేర్పిన అపర భగీరథుడు వైఎస్ఆర్ అని అన్నారు. 108,104 అంబులెన్స్ సేవలు, రైతులకు వ్యవసాయ రుణాలు మాఫీ వంటి ఎన్నో పథకాలు నేటికీ చిరస్మరణీయం అని వెల్లడించారు. వైఎస్ఆర్ లేరని మరణవార్త విని ఆయనతో పాటు 700 మంది మృతి చెందారని, మహానేత వర్ధంతి సందర్భంగా వారికి సైతం వైఎస్ఆర్ బిడ్డ నివాళులు అర్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, వైఎస్ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

# రాజంపేటలో అట్టహాసంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

## భారీ బైక్ ర్యాలీ.. 55 కిలోల కేక్ కట్.. మార్మోగిన జనసేన నినాదాలు







**రాజంపేట (ప్రజాసీమ):**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాజంపేట పట్టణంలో జనసేన శ్రేణుల ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అత్తిగారి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు జనసేన కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రాజంపేట జూనియర్ కళాశాల క్రీడా మైదానం నుంచి తోట కళ్యాణ మండపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన జెండాలు చేతబూని, పవన్ కళ్యాణ్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ కార్యకర్తలు ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సిద్ధవటం, ఒంటిమిట్ట, నందలూరు, రాజంపేట, సుండుపల్లె, వీరబల్లి మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై వేడుకలను విజయవంతం చేశారు. తోట కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ 55వ జన్మదినాన్ని పురస్కరించుకుని 55 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఎల్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని ప్రదర్శించారు. ఆయన ప్రసంగాన్ని కార్యకర్తలు, అభిమానులు ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమం మొత్తం జనసేన నినాదాలు, అభిమానుల సందడితో ఉత్సాహభరితంగా సాగింది. పవన్ కళ్యాణ్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించాలని జనసేన నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలు, భారీ బైక్ ర్యాలీ సందర్భంగా పట్టణంలో సందడి నెలకొంది.

# 23 వార్డులకు.. పోలింగ్ కేంద్రాల పరిశీలన





## ఓటర్లకు ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలి: కమిషనర్ దివిజ

సంపతి

**కాకినాడ జిల్లా ప్రజాసీమ**

గొల్లప్రోలు, సెప్టెంబర్ 2:రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గొల్లప్రోలు పురపాలక సంఘంలో పోలింగ్ కేంద్రాల పరిశీలనను అధికారులు ముమ్మరం చేశారు. ఇప్పటివరకు 20 వార్డులుగా ఉన్న పురపాలక సంఘానికి 23 వార్డులుగా ప్రభుత్వం గెజిట్ ఆమోదం పొందిన నేపథ్యంలో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారు.మున్సిపల్ కమిషనర్ దివిజ సంపతి సిబ్బందితో కలిసి పట్టణంలోని ప్రస్తుత పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. కొత్తగా ఏర్పాటు చేయాల్సిన కేంద్రాలకు అనువైన ప్రాంతాలను పరిశీలించడంతో పాటు తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు తదితర మౌలిక వసతులపై ఆరా తీశారు.మౌలిక వసతులు లేని కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలను వెంటనే కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బీవీఎస్ ప్రసాద్, పురపాలక, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

## - సంక్షేమ పథకాల రూపశిల్పి వైఎస్ఆర్

## - పేదల సంక్షేమాభివృద్ధికీ పెద్దపీట

## - పేదల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్

**వేంపల్లె ప్రజాసీమ:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సంక్షేమ పథకాల రూపశిల్పి, దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను నాయకుల మధ్య ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. బుధవారం దివంగత నేత డా.వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలకు వైఎస్ఆర్సీపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. పేదల సంక్షేమాభివృద్ధికీ పెద్దపీట వేసి.. తెలుగు రాష్ట్రాల పేద ప్రజల గుండెల్లో చిరస్థాయి నేతగా డా.వైఎస్ఆర్ నిలిచారని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం నిరంతరం కృషించి, శ్రమించిన మహోన్నత నేతగా డా.వైఎస్ఆర్ చరిత్రలో నిలిచారన్నారు. ఆయన ఆశయ సాధనే వైఎస్ఆర్సీపి ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైసిపి కన్వీనర్ కల్లూరు చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కటిక చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ ప్రాంతీయ అధ్యక్షుడు చల్లా బాలాజీ, మైనార్టీ కన్వీనర్ షేక్షావలి, ఎస్సీ సెల్ కన్వీనర్, మండల కార్యదర్శి కమతం రాజా, ఎంపిటిసి సభ్యులు మణిగోపాల్ రెడ్డి, కొండయ్య, రాజ్ కుమార్, హబిబుల్లా, నాయకులు రామశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శ్రావణ్, బికారి, అంజీ, షామీర్, హసన్ తదితరులు పాల్గొన్నారు.



# మరపురాని మహానేత వైఎస్ఆర్

## - వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా

**వేంపల్లె ప్రజాసీమ:**



పేదల గుండెల్లో చిరస్థాయి నేతగా నిలిచిన.. మరపురాని మహానేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని వైసిపి ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా కొనియాడారు. దివంగత నేత 17వ వర్ధంతి సందర్భంగా ఆయన అందించిన ప్రజా సంక్షేమ పాలనపై గుర్తు చేసుకున్నారు. పేదల సంక్షేమాభివృద్ధే లక్ష్యంగా ప్రజారంజక పాలన అందించిన ఘనత దివంగత నేత డా.వైఎస్ఆర్ కి మాత్రమే దక్కిందన్నారు. పేదల సంక్షేమం, వ్యవసాయం, వైద్యం, విద్యా రంగాల అభివృద్ధికి అనేక చారిత్రాత్మక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్, వ్యవసాయ రంగానికి ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, 108, 104 సేవలు, పావలా వడ్డీకే డ్వాక్రా రుణాలు, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్ల పథకం.. ఇలా ప్రతి సంక్షేమ పథకంలో వైఎస్ఆర్ గుండె చప్పుడు వినిపిస్తుందన్నారు. ఆయన అందించిన ప్రజా సంక్షేమ పాలన ను ప్రజలు ఎన్నటికీ మరువలేనివి అని ఉద్ఘోషించారు. ప్రజల గుండె చప్పుడు, పేదల కన్నీళ్లు తుడిచిన ఆ మహోన్నత నేతకు ఘన నివాళులు అర్పించారు.

# ఘనంగా డిప్యూటీ సిఎం జన్మదిన వేడుకలు

## - జనసేన నేత దాసరి రవిశంకర్

**వేంపల్లె ప్రజాసీమ:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు జనసేన సీనియర్ నేత దాసరి రవిశంకర్ వెల్లడించారు. బుధవారం స్థానిక నాల్గు రోడ్ల కూడలి నుంచి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ చేపట్టి, అభిమానులు, నాయకులు మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలను జనసేన నాయకులు, అభిమానుల మధ్య కోలాహలంగా ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా జనసేన యువజన విభాగం ఏర్పాటు చేసి, వీటి ఉద్దేశాలు, లక్ష్యాలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై ఎల్ఇడి స్క్రీన్ ద్వారా ఆన్లైన్ లో పార్టీ శ్రేణులకు పవన్ కళ్యాణ్ విశ్లేషించారని పేర్కొన్నారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేసేందుకు జనసేన యువజన విభాగం కీలకంగా పని చేస్తోందన్నారు. నాయకులు మల్లికార్జున, శ్రీను, హరినాథ్, చెన్నకృష్ణారెడ్డి, గణేష్, వెంకటేష్, దేవరాజు, రమేష్, లోకేష్, కిరణ్, మురళి, శివ, రామాంజీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# నందీశ్వర సన్నిధిలో ఎమ్మెల్సీ మధుసూదన్

## - ఆలయ మర్యాదలతో ఆహ్వానం

**వేంపల్లె ప్రజాసీమ:**



మండలంలోని నందిపల్లి గ్రామంలో వెలసిన శ్రీనందీశ్వరుడి సన్నిధిలో ఎమ్మెల్సీ మధుసూదన్, సెంట్రల్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ పామిడి వీర, వైసిపి రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి వీర ప్రతాప్ రెడ్డి లు సందర్శించారు. బుధవారం ఆలయ ఛైర్మన్ మారం శ్రీకాంత్ రటటడ్డి, వీరిని ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. అర్చకుడు కృష్ణా స్వామి నేతృత్వంలో నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ కట్టడాలు ఎంతో ఆధ్యాత్మిక భావం కలిగి ఉందని కొనియాడారు.

ప్రజాసీమ

# పవన్ పుట్టినరోజు వేడుకల్లో జనసేన జోష్

**రాజంపేటలో హోరెత్తిన బైక్ ర్యాలీ.. మహనీయుల విగ్రహాలకు క్షీరాభిషేకం**

**108 కొబ్బరికాయలతో మొక్కులు.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ బలోపేతమే లక్ష్యం: ఎల్లటూరు శ్రీనివాసరాజు**









రాజంపేట (ప్రజాసీమ):

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు రాజంపేటలో ఘనంగా జరిగాయి. జనసేన రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు ఎల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆరోగ్యం, ఆయురారోగ్యాల కోసం ముందుగా బోయినపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 108 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించారు. అనంతరం రాజంపేట పాత బస్టాండ్ నుంచి ఆంధ్ర కళ్యాణ మండపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. జనసేన జెండాలు చేతబట్టి, పార్టీ నినాదాలతో కార్యకర్తలు ర్యాలీలో సందడి చేశారు. ఆంధ్ర కళ్యాణ మండపం వద్ద శ్రీకృష్ణదేవరాయలు, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. దేశం, సమాజం కోసం సేవలందించిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. తదనంతరం భారీ కేక్‌ను కట్ చేసి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో పార్టీలో యువతకు పెద్దపీట వేస్తామని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జనసేన పార్టీని మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను

# మహానేతకు ఎంపి అవినాష్ రెడ్డి ఘన నివాళులు

వేంపల్లె ప్రజాసీమ:

దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం వైఎస్ఆర్ 17వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ ఘాట్ వద్ద వైఎస్ఆర్ సమాధికి పూలమాలతో నివాళులు అర్పించారు. అనంతరం అక్కడే ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నమస్కరించుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ అందించిన ప్రజా సంక్షేమ పాలనపై, ఆయన ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంక్షేమ పథకాల అమలు తీరుపై గుర్తు చేసుకున్నారు. పేదల పక్షపాతిగా, చిరస్థాయి నేతగా చరిత్రలో వైఎస్ఆర్ నిలిచి పోయారని ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు.



# నిరుపేదల గుండె చప్పుడు స్వర్గీయ వైఎస్సార్

**- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా**

మదనపల్లె (ప్రజాసీమ) :



స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ నిరుపేదల ఆరాధ్య దైవమని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే బాషా పేర్కొన్నారు.బుధవారం వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకొని మహానేతకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.కే బాషా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి తనదైన ముద్రవేశారని,ముఖ్యంగా జలయజ్ఞం,ఆరోగ్య శ్రీ,ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజల జీవితాలలో వెలుగులు నింపారని కొనియాడారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేసి అసలు అసలైన కాంగ్రెస్ వాదిగా ముద్రవేసుకున్నారన్నారు.రెండవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 2009 సెప్టెంబర్ 2న పావురాలగుట్టలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్సార్ మృతిచెందడం దురదృష్టకరమన్నారు.ప్రస్తుత ఏపీసీసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిర్విరామ కృషిచేస్తున్నారని కొనియాడారు.వైఎస్సార్ ఆశయ సాధనకు కాంగ్రెస్ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# బీసి నేత రెడ్డెప్పపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**- బీసీల జోలికొస్తే ఊరుకునేది లేదు**

**- బీసీహెచ్ పిఎస్ వ్యవస్థాపకులు బోడెం రాజశేఖర్ హెచ్చరిక**

మదనపల్లె (ప్రజాసీమ) :

బీసీ హక్కుల పోరాట సమితి అన్నమయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.రెడ్డెప్పపై పట్టణంలోని సరస్వతి నగర్ వద్ద కొందరు వ్యక్తులు విచక్షణా రహితంగా దాడి చేయడం దుర్మార్గపు చర్య అని బీసీహెచ్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ఆరోపించారు.బుధవారం మదనపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి పురం సహదేవ,రాయలసీమ ప్రచార కార్యదర్శి రామకృష్ణ,గౌరవ అధ్యక్షులు సుబ్బరాజు, జిల్లా గౌరవ అధ్యక్షులు పోతబోలు వెంకటరమణ, నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు, జిల్లా యువజన ప్రచార కార్యదర్శి రామ్మోహన్ నాయుడు, తంబళ్లపల్లె నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు మురళీధర్ నాయుడు, తంబళ్లపల్లి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు గఫూర్ తదితరులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ బీసీ నేత రెడ్డెప్పపై కొందరు వ్యక్తులు విచక్షణారహితంగా దాడి చేశారని,దీంతో ఆయన చేయికి తీవ్ర గాయమై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు.అయితే ఇంతవరకు దాడి చేసిన వారిని పోలీసులు అరెస్ట్ చేయకపోవడం శోచనీయమన్నారు. దాడి చేసిన వారు అధికార పార్టీ వారైనా,ఇతర పార్టీల వారైనా సరే కఠినంగా శిక్షించాలన్నారు. కూటమి అధికారంలోకి రావడానికి బీసీలే కీలకమని గుర్తు చేశారు.బీసీలు అన్ని పార్టీలలో ఉన్నారని శ్రీ,బీసీల జోలికి వస్తే సహించేది లేదన్నారు.పోలీస్ శాఖ అంటే తమకు ఎంతో గౌరవం అని,ఈ ఘటనపై పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి, రాజకీయ ప్రలోభాలకు లొంగకుండా నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.




# పుల్లంపేటలో ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ వారు 4 తేదీన ఉచిత మెడికల్ క్యాంపు

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:

పుల్లంపేట గ్రామ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో శ్రీ భువన ఫస్ట్ ఎయిడ్ సెంటర్ మరియు మధు మెడికల్స్ ఆధ్వర్యంలో, ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్, తిరుపతి సహకారంతో ఈ శుక్రవారం నాడు భారీ ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించనున్నారు.ఈ వైద్య శిబిరం పుల్లంపేటలోని ఎస్‌బీవీడీ సభ హైస్కూల్ ప్రాంగణంలో ఉదయం నుంచి ప్రారంభం కానుంది. వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వైద్య సూచనలు అందించనున్నారు.అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించిన ప్రాథమిక పరీక్షలు, వైద్య సలహాలు మరియు అవసరమైన చికిత్సపై మార్గదర్శకాలు ఈ శిబిరంలో అందుబాటులో ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా క్యాంపు నిర్వాహకులు బాలాజీ దామోదర్ మాట్లాడుతూ, పుల్లంపేట గ్రామ ప్రజలందరూ ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించుకోవాలని, ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్‌కు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు సేవలు అందించనున్నందున ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరుకావాలని కోరారు.పుల్లంపేట ప్రజలందరికీ ఈ ఉచిత మెడికల్ క్యాంపులో పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

# మహానేత వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:



తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలో దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. పుల్లంపేట బైపాస్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సయ్యద్ ముస్తాక్ మాట్లాడుతూ, వైఎస్సార్ అంటే ఒక విప్లవం, ఆయన అడుగుజాడలే నేటి సమాజానికి స్ఫూర్తి అని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం వంటి ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత అని కొనియాడారు. నేటికీ ప్రభుత్వాలు ఆయన చూపిన సంక్షేమ బాటలోనే నడుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ దార్ల రామనాథం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, రైల్వే కోడూరు పంచాయతీరాజ్ వింగ్ అధ్యక్షుడు మూరి శంకర్ రెడ్డి, ఎంపీటీసీ సుబ్బారెడ్డి, దుర్గా రెడ్డి, సుధాకర్ రెడ్డి, కొండేటి బాబు, గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి, రవీంద్ర రెడ్డి, సయ్యద్ అల్లాబకష్, మొహమ్మద్ గౌస్, నల్లం మణి, షేక్ చాన్ బాషా, శంకర, అమరసాని నరసింహులు, సయ్యద్ బాషా, షేక్ వలీ, సయ్యద్ రిజ్వాన్, కార్తీక్ రెడ్డి, హరిబాబు, శేఖర్ తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఏపీ అభివృద్ధికి బాటలు వేస్తున్న డీసీఎం పవన్ కళ్యాణ్

**- తెలుగుదేశం సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ ప్రశంసలు**

మదనపల్లె (ప్రజాసీమ) :

ఏపీ అభివృద్ధిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాత్ర అద్వితీయమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఆర్.జె వెంకటేష్ పేర్కొన్నారు.బుధవారం నిమ్మనపల్లి కూడలిలోని టిడిపి కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి జనసేన అధినేతకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వైసీపీ కబంద హస్తాల నుండి విముక్తి కల్పించి కూటమి విజయంలో పవన్ కళ్యాణ్ తనదైనా పాత్ర పోషించారన్నారు.ఉప ముఖ్యమంత్రిగా,పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 వేల కిలోమీటర్లుపైగా సీసీ రోడ్లు వేసిన ఘనత పవన్ కళ్యాణ్ కే దక్కుతుందన్నారు.ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో రోడ్డు లేక గిరిజన ప్రజలు తీవ్ర అవస్థలు పడేవారన్నారు.ఎవరికైనా జబ్బు చేస్తే డోలీ విధానంలో మోసుకెళ్లేవారన్నారు.ప్రస్తుతం ఏజెన్సీ ప్రాంతాల్లో తారురోడ్లు వేసి గిరిజనుల బాధలను తొలగించి,వారి జీవితాలలో వెలుగులు నింపారని కొనియాడారు.గతంలో ఉమ్మడి ఏపీ నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు జబ్బులు బారిన పడితే,వారి పక్షాన పోరాడి మంచినీటిని అందించారన్నారు.నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే పవన్ కళ్యాణ్ కి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సైతం ఉప ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారన్నారు.టిడిపి- జనసేన-బీజేపీ మైత్రి మరింత బలపడాలని ఆకాంక్షించారు.త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి విజయమ్మ,మాజీ సర్పంచ్ రాజన్న,చలపతి,రామన్న జనసేన నాయకులు గట్టు రాజన్న,బసినకొండ రామచంద్ర,వెంకటరమణ,నాసిర్,కనకమ్మ,దేవకి తదితరులు పాల్గొన్నారు.




# అనాథ వృద్ధాశ్రమంలో పవన్ జన్మదిన వేడుకలు

**- అనాధ వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు**

**- జనసేన నేత పోతిరెడ్డి చలపతి**

వేంపల్లె ప్రజాసీమ:

స్థానిక మథర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అనాథ వృద్ధాశ్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను నిర్వహించినట్లు జనసేన నేత పోతిరెడ్డి చలపతి వెల్లడించారు. బుధవారం అనాథ వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. అలాగే వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవయే మాధవసేవగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం మేరకు ఆయన స్ఫూర్తితో అనాథ వృద్ధుల మధ్య ఈ వేడుక చేపట్టామని, రాష్ట్ర అభివృద్ధిపై, అనాథలపై డిసిఎం పవన్ కు ఉన్న చిత్తశుద్ధి గురించి అనాథ వృద్ధులకు అవగాహన కల్పించామన్నారు. నిండు నూరేండ్లు సంతోషంగా, ఆయూరోగ్యాలతో ఉండాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సింగంశెట్టి సూర్య నారాయణ, గుర్రప్ప, మారుతి, ప్రసాద్ బాబు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# మదనపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

**- శుభాకాంక్షలు తెలిపిన ప్రెస్ క్లబ్ సభ్యులు**

**మదనపల్లె (ప్రజాసీమ) :**

ఇటీవల పట్టణంలో మార్వ్ఫారి వీధిలోని శీనా టీస్టాల్ ఎదురుగా ఏర్పాటైన మదనపల్లి ప్రెస్ క్లబ్ నూతన ప్రధాన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో మదనపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,గౌరవ సలహాదారుగా సిరివేలు చరణ్ కుమార్,అధ్యక్షుడిగా నక్కింటి రవీంద్ర,కార్యదర్శిగా మోడెం శ్రీనివా సరావు, కోశాధికారిగా నానబాల కుమార్ లను ఎన్నుకున్నారు.ఇందుకు మదనపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు అప్పినపల్లి భాస్కరాచారి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం మదనపల్లి ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం తనను గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. పాత్రికేయ వృత్తి ఎంతో ఉన్నతమైందని సమాజంలో జరిగే పరిణామాలను ప్రజలకు వివరిస్తూ నిస్వార్థమైన సేవలందించడంలో ముందుంటారని కొనియాడారు. సమిష్టి కృషితో మదనపల్లి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి బాటలు వేద్దామని పిలుపునిచ్చారు.అనంతరం గౌరవ సలహాదారు సిరివేలు చరణ్ కుమార్ మాట్లాడుతూ మహోన్నత ఆశయం,సమాజానికి మంచి చేయాలనే సదుద్దేశంతో ఏర్పాటైన మదనపల్లి ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడిగా తనను నియమించడం ఆనందంగా ఉందన్నారు.మదనపల్లె ప్రెస్ క్లబ్ పాత్రికేయుల సంక్షేమం అభ్యున్నతికి తన సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు.పాత్రికేయ వృత్తిలో తనకు అనుభవం తక్కువే అయినప్పటికీ ఈ




రంగంలో తనకు అందరూ సన్నిహితులేనన్నారు. సమాజంలోని సమస్యలను,లోటుపాట్లను నిర్భయంగా ప్రచురించి ప్రజల పక్షాన కలం గళం వినిపించాలని ఆయన సూచించారు. మదనపల్లి ప్రెస్ క్లబ్ దినదినాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.నూతన అధ్యక్ష,కార్యదర్శి,కోశాధికారులు మాట్లాడుతూ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతగా నిర్వర్తిస్తామని, మదనపల్లి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తామని, పాత్రికేయుల సమస్యలపై పోరాటం చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.సమాజ శ్రేయస్సు కోసం పనిచేయడంలో మదనపల్లి ప్రెస్ క్లబ్ ను ముందు వరుసలో నిలుపుతామని వెల్లడించారు.తమకు ఈ అవకాశం కల్పించిన మదనపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం సభ్యులు నూతన ప్రధాన కమిటీని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు

**పుల్లంపేట తహసీల్దార్ కార్యాలయంలో రీ-సర్వే పనులపై సమీక్ష**

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**



తిరుపతి జిల్లా పుల్లంపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ గోవిందరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న రీ-సర్వే పనుల పురోగతిపై తహసీల్దార్ మురళీకృష్ణతో సమీక్ష నిర్వహించారు. మండలంలో ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా రీ-సర్వే పనులను వేగవంతంగా, సజావుగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పుల్లంపేట మండలం రీ-సర్వేలో ముందంజలో ఉన్నప్పటికీ, జిల్లాలో ఆదర్శంగా నిలిచే విధంగా అందరి సమన్వయంతో పనులు పూర్తి చేయాలని సూచించారు.భూ సమస్యలు, ఆన్‌లైన్ రికార్డులకు సంబంధించిన పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని, అలాగే పీజీఆర్ఎస్, ఐవీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయంలో ఎలాంటి పెండింగ్ లేకుండా పనులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా సర్వే అధికారి ఏడి రాంప్రసాద్, ఆర్డీవో రామ్మోహన్, ఆర్ఐ అశ్విత్ నారాయణతో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలవరం కాంగ్రెస్ మానస పుత్రిక

**- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి**

**వేంపల్లె ప్రజాసీమ:**

పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్ట్ ప్రకృతి ప్రసాదించిన వరమని, ఆ ప్రాజెక్ట్ కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు సాగు, తాగునీరు అందించే పోలవరం ఎడమ కాలువకు సిఎం చంద్రబాబు ప్రారంభించడం హర్షణీయమని వెల్లడించారు. ప్రాజెక్ట్ పూర్తైతే 7.20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు, 10.13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. 540 గ్రామాల్లో 28.50 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. విశాఖ ఉక్కు కర్మగారానికి అవసరమైన పారిశ్రామిక నీరుతో పాటు 960 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి అవుతుందన్నారు. ఉమ్మడి మద్రాస్ రాష్ట్రంలో 1942లో 200 అడుగుల ఎత్తున పోలవరం ప్రాజెక్టు నిర్మించాలని ప్రతిపాదన రాగా.. ఆ ఎత్తులో నిర్మిస్తే భద్రాచలం గుడి మునుగుతుందన్న కారణంతో 1980లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న అంజయ్య దీని ఎత్తును 150 అడుగులకు తగ్గించడం జరిగిందన్నారు. 2004, జులైలో కాంగ్రెస్ పాలనలో ప్రాజెక్ట్ కు పరిపాలన మంజూరు చేశారని, 2004-14 మధ్య రాష్ట్ర బడ్జెట్ నుండి రూ. 5136 కోట్లు ఖర్చు చేశారన్నారు. ప్రాజెక్ట్ మొత్తం 32 శాతం మేర పనులు కాంగ్రెస్ హయాంలోనే పూర్తైన్నట్లు వెల్లడించారు. 90 శాతం అనుమతులు వచ్చాయని, కుడి కాలువ పనులు 80 శాతం, ఎడమ కాలువ పనులు 45 శాతం జరిగినట్లు తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి కాకపోయినా కుడి కాలువ పనులు పూర్తైన నేపథ్యంలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించగలుతున్నామని వివరించారు. సిఎం చంద్రబాబు ప్రారంభించిన పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 40 శాతం పనులు కాంగ్రెస్ పాలనలోనే జరిగాయని స్పష్టం చేశారు. కాలువ మొత్తం పొడవు 182 కి.మీ కాగా అందులో 134 కి.మీ కాలువ తవ్వకం పనులు, 113 కి.మీ లైనింగ్ కాంక్రీట్ పనులు, 9987 ఎకరాల భూసేకరణ కాంగ్రెస్ హయాంలోనే పూర్తైన్నట్లు వెల్లడించారు. ఎడమ కాలువకు నీళ్లు ఎత్తిపోసే పుష్కర ఎత్తిపోతల పథకం కూడా 2008లో పూర్తైందన్నారు. 2014-19 కాలం టిడిపి పాలనలో కాలువ పెండింగ్ పనులు, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం పనులు జరిగాయని, వైకాపా పాలనలో కొంతమేరకు తవ్వకం, లైనింగ్ పనులు జరిగాయన్నారు. కూటమి పాలనలో ఆక్విడెక్ట్ నిర్మాణం, పునరావాస కార్యక్రమాలు జరిగాయన్నారు. దీనిని బట్టి చూస్తే పోలవరం ఎడమ కాలువకు సంబంధించి కాంగ్రెస్, టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాల పాత్ర ఉందన్నారు. పోలవరం జలాశయం నుండి గ్రావిటీ ద్వారా గోదావరి జలాలు కుడి, ఎడమ కాలువల ద్వారా ప్రవహించినప్పుడే పోలవరం ప్రాజెక్టు పూర్తైనట్లు లెక్క అన్నారు. ప్రస్తుతానికి పురుషోత్తపట్నం,



పుష్కర ఎత్తిపోతల పథకాల ద్వారా మాత్రమే గోదావరి జలాలను ఎడమ కాలువలోకి పంపడం జరుగుతుందన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించి పోలవరం ప్రాజెక్టు ఎత్తును 150 అడుగుల మేర నిర్మించి గ్రావిటీ ద్వారా ఎడమ కాలువలోకి గోదావరి జలాలు పంపేందుకు కృషి చేయాలని తులసిరెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# రాజకీయ అండదండలతో ప్రభుత్వ భూముల కబ్జా యత్నమా?

**పశువుల మేత బీడు పోరంబోకు భూములను కూడా వదలని భూభకాసురలు**

**విచారించాలని జాయింట్ కలెక్టర్ తాసిల్దార్ కు సూచన**

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**



తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం రెడ్డిపల్లిపేట రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ మేత బీడు పోరంబోకు భూమి కబ్జాకు గురవుతోందంటూ రెడ్డిపల్లిపేటకు చెందిన రొంపిచర్ల మురళి జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావుకు వినతిపత్రం సమర్పించారు. ఫిర్యాదును స్వీకరించిన జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది.ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం, రెడ్డిపల్లి చెరువు కట్ట కింద లక్ష్మీనరసింహస్వామి ఆలయం వెనుక భాగంలో ఉన్న సర్వే నంబర్ 522 మేత బీడు పోరంబోకు ప్రభుత్వ భూమిని జగదీష్‌తో పాటు మరికొందరు వ్యక్తులు పశువుల మేత భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ భూములు కనిపించిన చోటల్లా కబ్జాలకు పాల్పడుతున్నారని, కొందరు రాజకీయ అండదండలతో ఇలాంటి చర్యలకు తెగబడుతున్నారని ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ఆక్రమణలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ వ్యవహారంపై స్పందించిన తహసీల్దార్ మురళీకృష్ణ, ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని తెలిపారు. ఫిర్యాదును పరిశీలించి సంబంధిత స్థలంలో విచారణ నిర్వహించి, అవసరమైతే హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారుకు హామీ ఇచ్చారు.

# కృషి,పట్టుదల,అధ్యాపకుల మార్గదర్శకత్వం విజయానికి సోపానాలు

**- మిట్స్ యూనివర్శిటీ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం**

**మదనపల్లె (ప్రజాసీమ) :**

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీలో బి.టెక్ విద్యార్థులకు బుధవారం అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థిని టి.ఆర్ దీక్షిత,సాఫ్ట్వేర్ డెవలపర్,అమెజాన్ సంస్థ,బెంగళూరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిట్స్‌లో మొదటి సంవత్సరం విద్యార్థినిగా ప్రారంభమైన తన ప్రయాణంలో అధ్యాపకుల మార్గదర్శకత్వం, సంస్థ అందించిన సహకారం, నిరంతర కృషి మరియు పట్టుదల తన విజయానికి ఎంతో దోహదపడ్డాయని తెలిపారు.వీటి ఫలితంగానే వివిధ దశల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని,ప్రస్తుతం బెంగళూరులోని అమెజాన్ సంస్థలో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ఇంజనీర్ గా రూ.29 లక్షల వార్షిక వేతన ప్యాకేజీతో ఎంపికై పనిచేస్తున్నట్లు తెలిపారు.అమెజాన్ ఉద్యోగ ఎంపిక ప్రక్రియలోని వివిధ ఇంటర్వ్యూ రౌండ్లు,అడిగిన ప్రశ్నల స్వభావం,వాటికి సమర్థవంతంగా సమాధానం చెప్పే విధానాలను వివరించారు.విద్యార్థులు తొలి సంవత్సరం నుంచే కోడింగ్,సమస్య పరిష్కార నైపుణ్యాలు,కమ్యూనికేషన్ స్కిల్స్,టీమ్‌వర్క్ వంటి సాంకేతిక మరియు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడంతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాధనాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు.ఏఐపై పూర్తిగా ఆధారపడకుండా తమ స్వంత ఆలోచనా మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు సరైన సమయంలో ఇంటర్న్‌షిప్‌లను చేపట్టాలని, అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకోవాలని,తమ సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకుంటూ మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ అందిస్తున్న విద్యా,సాంకేతిక మరియు కెరీర్





అవకాశాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిజిక్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ డి.జగదీశ్ బాబు,అల్యూమిని రిలేషన్స్ ఆఫీసర్ డాక్టర్ జి.నాగాశ్వేత,అల్యూమిని కో-ఆర్డినేటర్ వి.గీత మరియు మొదటి సంవత్సరం విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు!

**500 మంది జనసైనికులతో బైక్ ర్యాలీ!**

**పుంగనూరు ప్రజాసీమ :**

పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయం నుండి ట్రావెల్స్ బంగ్లా వరకు జనసేన నాయకులు 500 మంది జనసేన కార్యకర్తలతో కలసి భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ సర్కిల్లో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా బాణాసంచా కాలుస్తూ కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ర్యాలీగా ట్రావెల్స్ బంగ్లా వద్ద ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటుచేసి జనసైనికులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ చిన్న రాయల్, సింగల్ విండో చైర్మన్ పగడాల రమణ, జనసేన నాయకులు కోలాసోమ శేఖర్,గాజుల నరేష్, చైతన్య, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండుగలా డీసీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

**- భారీ బైక్ ర్యాలీతో కదం తొక్కిన జనసైనికులు**

**- ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం ఆధ్వర్యంలో సంబరాలు**

**మదనపల్లె (ప్రజాసీమ) :**

అన్నమయ్య జిల్లా కేంద్రమైన,మదనపల్లి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ మదనపల్లి ఇంచార్జ్ గంగారపు రాందాస్ చౌదరి సూచనలతో బుధవారం మదనపల్లి ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ మరియు రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు జనసేన నాయకులు కార్యకర్తలు వీరమహిళలు జనసైనికులు మెగా అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా మిషన్ కాంపౌండ్ నుండి చిత్తూరు బస్టాండ్,బెంగుళూరు బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్,నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరి సర్కిల్ మీదుగా శ్రీదేవి గార్డెన్స్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం శ్రీదేవి గార్డెన్స్ నందు బారీ కేక్ కటింగ్ చేసి డిప్యూటీ సీఎం పవన్ పవన్ కళ్యాణ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మదనపల్లి ఏఎంసి చైర్మన్ జంగాల శివరామ్ రాయల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేస్తున్నారన్నారు.రాష్ట్ర చరిత్రలో 100 శాతం స్ట్రైక్ రేట్ తో విజయం సాధించిన ఏకైక పార్టీగా జనసేన రికార్డ్ సృష్టించినన్నారు.పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా సమర్థవంతంగా



బాధ్యతలు నిర్వర్తిస్తున్నారన్నారు.పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం జనసేన శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భగవంతుడి కృపాక టాక్షాలతో పవన్ కళ్యాణ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బండి మనోహర్,చేనేత విభాగ ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,జిల్లా జాయింట్ సెక్రెటరీ సనావుల్లా,గజ్జల రెడ్డెప్ప,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్,రూరల్ మండలం అధ్యక్షులు రోణురు బాబు,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ప్రదీప్ సింగ్,రామసముద్రం మండలం అధ్యక్షులు హోసూరు చంద్రశేఖర్,ఏఎంసి డైరెక్టర్ రోణూరు బాబు,గడ్డం లక్ష్మీపతి,బీసీ సంక్షేమ రాష్ట్ర కార్యదర్శి చామంచుల మల్లికా,జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు,వీరమహిళలు మెగా అభిమానులు పాల్గొన్నారు.

# ఉమ్మడి కడప జిల్లా ఫెన్సింగ్ క్రీడాకారుల నమోదు

**రాజంపేట (ప్రజాసీమ):**

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఉమ్మడి కడప జిల్లాలోని చైల్డ్ (ఖ-10), మినీ (ఖ-12) ఫెన్సింగ్ క్రీడాకారుల నమోదు కార్యక్రమం సెప్టెంబర్ 3వ తేదీ సాయంత్ర 4 గంటల నుండి జూనియర్ కాలేజ్ క్యాంపస్ , రాజంపేట నందు ఉమ్మడి కడప జిల్లా ఫెన్సింగ్ క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నామని జిల్లా ఫెన్సింగ్ సంఘం కార్యదర్శి ఆకుల చంద్ర కళావతి తెలిపారు. జిల్లా స్థాయిలో ఎంపికైన బాలబాలికలు సెప్టెంబర్ 6వతేదీన విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలు పాల్గొంటారని వారు తెలిపారు. మినీ (అండర్ -12) కు 01జనవరి 2015 నుండి పుట్టినవారు, చైల్డ్ (అండర్-10 )కు 01జనవరి 2017 నుండి జన్మించిన ఫెన్సింగ్ క్రీడాకారులు అర్హులని అన్నారు. ఈ ఎంపికలలో పాల్గొనే క్రీడాకారులు వారి పుట్టిన తేదీ ధ్రువపత్రం, ఫెన్సింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వారి గుర్తింపు పత్రం, ఆధార్ కార్డు, 2పాస్పోర్ట్ సైజ్ ఫోటోల తోపాటు హాజరు కావలెనని అన్నారు. మరిన్ని వివరములకు నం 091 94908 63917 నందు సంప్రదించాలని జిల్లా కార్యదర్శి ఏ చంద్ర కళావతి కోరారు.

ప్రజాసీమ

# దామచర్ల సత్యను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ నవీన్ కుమార్

**రాజంపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి**

రాజంపేట (ప్రజాసీమ):



తెలుగుదేశం పార్టీ జోన్–4 రీజినల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్యను ఆయను ఒంగోలులోని నివాసంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ నవీన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పార్టీ బలోపేతం, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ క్రమంలో రాజంపేట మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ పదవికి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ వినతిపత్రం అందజేశారు. పార్టీ ఆవిర్భావం నుంచి క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా సేవలందిస్తున్నానని, పార్టీ అధిష్ఠానం ఆశీస్సులు అందించి అవకాశం కల్పిస్తే స్థానికంగా పార్టీ గెలుపునకు, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. ?దీనిపై స్పందించిన దామచర్ల సత్య మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్త సేవలను పార్టీ అధిష్ఠానం గుర్తిస్తుందని, సమర్థత, ప్రజాదరణ ఆధారంగా అర్హులకు తగిన ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇస్తారు అని అన్నారు.

# వైఎస్సార్‌కు వైఎస్సార్సీపీ శ్రేణుల ఘన నివాళి

కాకినాడ జిల్లా ప్రజాసీమ







పిఠాపురం, దివంగత ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ వ్యవస్థాపక నేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని పిఠాపురం నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ శ్రేణులు ఘనంగా నివాళు లర్పించాయి. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ ఆధ్వర్యంలో పిఠాపురంలోని వైఎస్సార్సీపీ పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ శ్రేణులు బైక్ ర్యాలీగా పిఠాపురం మున్సిపల్ కార్యాలయం వద్దకు చేరుకుని అక్కడ ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సేవలను, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు.-- గొల్లప్రోలులో నివాళులు గొల్లప్రోలులో వైఎస్సార్సీపీ టౌన్ అధ్యక్షుడి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాల్లో మొగలి అయ్యారావు, జ్యోతుల బీముడు, రామిశెట్టి సత్తిబాబుదాసం పూసలు, గండేటి రాము,మొండిశివ ,నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# డాక్టర్ ఎన్.సేతు ఉన్నత పదవులను అలంకరించాలి

**- బిసిహెచ్ పిఎస్ అధ్యక్షులు బోడెం రాజశేఖర్ ఆకాంక్ష**

మదనపల్లె (ప్రజాసీమ) :

రాజకీయ రంగంలో డాక్టర్ ఎన్.సేతు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బీసీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోడెం రాజశేఖర్ పేర్కొన్నారు.ఇటీవల బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ఎన్.సేతు నియమితులైన సంగతి విధితమే.ఈ నేపథ్యంలో బుధవారం బీసీహెచ్ పిఎస్ జిల్లా కార్యదర్శి పురం సహదేవ,రాయలసీమ ప్రచార కార్యదర్శి రామకృష్ణ,గౌరవ అధ్యక్షులు సుబ్బరాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు పోతబోలు వెంకటరమణ,నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు చంద్రశేఖర్ నాయుడు,జిల్లా యువజన ప్రచార కార్యదర్శి రామ్మోహన్ నాయుడు,తంబళ్లపల్లె నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు మురళీధర్ నాయుడు,తంబళ్లపల్లి నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు గఫూర్ తదితరులతో కలిసి సేతు మరియు ప్రిన్సిపల్ నిశ్చిత సేతులను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ విద్యారంగంలో 30 ఏళ్లకుపైగా సుధీర్ఘ అనుభవం గడించి,ఎంతోమంది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేశారని కొనియాడారు.క్రమశిక్షణ,నాణ్యమైన విద్యాబోధనలో విజయభారతి పాఠశాల రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిందన్నారు.అంతేకాకుండా మదనపల్లెలో బిజెపి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారని తద్వారా ఆ పార్టీ అధిష్టానం ఆయన సమర్ధతను గుర్తించి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం శుభసూచకమన్నారు.ఆయనతో తనకు ఉన్న అనుబంధం ప్రత్యేకమైనదని గుర్తుచేసుకున్నారు.సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు పరితపించే డాక్టర్ ఎన్.సేతుకి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.



# జనం కోసం పుట్టిన జననేత పవన్ కళ్యాణ్: పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ

**అట్టహాసంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు**

**బైక్ ర్యాలీకి విశేష స్పందన..**

**స్వచ్ఛందంగా పాల్గొన్న యువకులు**

విశాలాంధ్ర - రాజంపేట:

సమాజంలో మార్పును తీసుకు రావడానికే 2014 సంవత్సరంలో జనసేన పార్టీని స్థాపించడం జరిగిందని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ అన్నారు. బుధవారం జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పార్లమెంట్ కేంద్రమైన రాజంపేట పట్టణ కేంద్రంలోని తోట కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సుమారు 700 మంది జన సైనికులతో కలిసి జూనియర్ కళాశాల క్రీడా మైదానం వద్ద బైక్ ర్యాలీ ప్రారంభించారు. అక్కడి నుండి తోట కళ్యాణమండపం వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు.ఈ ర్యాలీ పట్టణ కేంద్రంలోని ప్రధాన రోడ్లపై జనసేన పార్టీ జండాలను చేతపట్టి జయహో పవన్ కళ్యాణ్, హ్యాపీ బర్తడే అంటూ నినాదాలు చేస్తూ యువత కేరింతల కొట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగానే పాత బస్టాండ్ వద్ద శ్రీకృష్ణదేవరాయలు గ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అక్కడినుండి పొట్టి శ్రీరాములు గ్రహానికి ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్నటువంటి అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బైక్ ర్యాలీతో తోట కళ్యాణమండపం వద్దకు చేరుకొని జన సైనికులు, వీర మహిళలతో కలిసి సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల కష్టాలను దగ్గర ఉండి చూసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. సమాజంలో మార్పును తేవాలని లక్ష్యంతో పార్టీని స్థాపించి రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు. కూటమి ప్రభుత్వంలో కీలకమైన పదవిలో ఉంటూ నిత్యం ప్రజా సంక్షేమం కోసం పని చేస్తున్నారన్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో ఉన్నటువంటి అన్ని మండలాలలో జనసేన పార్టీ జెండాలు ఎగరాలని పిలుపునిచ్చారు. ప్రజల కోసం నిరంతరం పరితపిస్తూ కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ కోసం నిరంతరం పరితపిస్తూ కృషి చేస్తున్న ప్రతి ఒక్కరు అండగా నిలిచి ఆయనను ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు.పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు









కలగాలని, మరిన్నీ ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.అనంతరం జన సైనికులు, వీర మహిళలు నడుమ వారి 55 కేజీల కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కన్నులు పండుగగా వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో జన సైనికులు, వీర మహిళలు పాల్గొనడంతో వారికి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థలు అధినేత ఎస్ వి రమణ, కేఎల్ నరసింహ, గురివి గారి వాసు, కోరముట్ల హరి, బీజేపీ నాయకుడు పట్టు పోగుల ఆదినారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్, సింగిల్ విండో చైర్మన్ జయ కృష్ణ, శంకర్, నరసయ్య, అదృష్ట, మోహన్,వాసు, కేదారనాథ్, కొట్టే శ్రీహరి, గుగ్గిల వెంకటేష్, సుండుపల్లి ఓబులేష్, పోలిశెట్టి శ్రీను, మల్లెం సుబ్బయ్య, నల్లెంశెట్టి రఘుపతి, వీరయ్య ఆచారి, గిరీష్, మల్లేశ్వర రెడ్డి, సోమేష్, జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయాల సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి

**డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళు లర్పించిన వైఎస్సార్సీపీ యువ నాయకులు**

**కోన గ్రామానికి చెందిన బుడుగు శశిధర్ రెడ్డి, బొమ్మల గురునాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు**

కలకడ ప్రజాసీమ :



దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని కలకడ మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి వైఎస్సార్సీపీ యువ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. కలకడ మండలం కోన గ్రామానికి చెందిన వైఎస్సార్సీపీ యువ నాయకులు బుడుగు శశిధర్ రెడ్డి, బొమ్మల గురునాథ్ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రిగా ఆయన ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని గుర్తుచేశారు. ముఖ్యంగా రైతుల సంక్షేమం, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, పేదలకు గృహ నిర్మాణం, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని తెలిపారు.బుడుగు శశిధర్ రెడ్డి, బొమ్మల గురునాథ్ మాట్లాడుతూ డాక్టర్ వైఎస్సార్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ఆయన చూపిన బాటలో నడుస్తూ పేదలు, రైతులు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయనను ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా స్మరించుకోవడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు. వైఎస్సార్ చూపిన సంక్షేమం, అభివృద్ధి, ప్రజా సేవా మార్గాన్ని కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

# యల్లటూరు ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - రాజంపేట:

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని రాజంపేట జనసేన పార్లమెంట్ ఇంచార్జి యల్లటూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో బుధవారం పలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బోయినపల్లి లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో పవన్ కళ్యాణ్ కు ఆయురారోగ్యాలు కలగాలని, ప్రజాసేవలో మరింత విజయాలు ప్రసాదించాలని 108 కొబ్బరి కాయలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీకృష్ణ దేవరాయలు, అల్లూరి సీతారామరాజు, అంబేద్కర్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి, పూలదండలతో అలంకరించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలి నుంచి ఆంధ్ర కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి జనసేన పార్టీ పట్ల తమ అభిమానాన్ని, ఉత్సాహాన్ని చాటుకున్నారు.న్యూ ఆంధ్ర కల్యాణ మండపంలో కేక్ కోసి వేడుకలు చేసుకున్నారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాసరాజు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజాసేవ, యువతకు అందిస్తున్న ప్రోత్సాహం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రజాసేవ, యువత అభ్యున్నతి, సమాజ సంక్షేమం కోసం జనసేన శ్రేణులు నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి యల్లటూరు శివరామరాజు, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, జనసేన నాయకులు కోలాటం హరికృష్ణ, వినోద్ కుమార్ వర్మ, పెడగాల సుధాకర్ రాయల్ తో పాటు జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# పవన్ కళ్యాణ్ పుట్టినరోజున జనసైనికుడి సేవా కార్యక్రమం!

**పేద కుటుంబానికి రూ.5 లక్షలతో ఇల్లు నిర్మించి ఇచ్చిన జనసైనికుడు సుబ్బు!**

**గత ఏడాది కూడా నరసింహా కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇచ్చిన సుబ్బు టీం!**

పుంగనూరు ప్రజాసీమ :

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా జనసైనికుడు సుబ్రహ్మణ్యం సేవా కార్యక్రమంతో తన అభిమానాన్ని చాటుకున్నారు.కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా ముల్బాగల్ తాలూకా గుడిపల్లి పంచాయతీ పరిధిలోని వలికిరి గ్రామంలో పూరిగుడిసెలో నివసిస్తున్న ఓ వృద్ధురాలు, అంగవైకల్యంతో ఉన్న ఆమె కుమారుడు వేణు కుటుంబానికి సుమారు రూ.5 లక్షల సొంత నిధులతో నూతన ఇల్లు నిర్మించి అందజేశారు.పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకుని పేదలు, ఇల్లు లేని కుటుంబాలకు ప్రతి ఏడాది ఇళ్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించుకున్నామని సుబ్బు తెలిపారు. గత ఏడాది కూడా ముల్బాగల్ తాలూకా నాచిపల్లి గ్రామానికి చెందిన నరసింహకు ఇల్లు నిర్మించి గృహప్రవేశం చేయించినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కర్ణాటక జేడీఎస్ మాజీ ఎమ్మెల్యే



ప్రకాష్, జనసేన రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ దారం అనిత, చిత్తూరు జనసేన మహిళా నాయకురాలు చైతన్య, కర్ణాటక చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.సేవా కార్యక్రమం ద్వారా పవన్ కళ్యాణ్‌కు పుట్టినరోజు కానుకగా ఇల్లు అందించడం పట్ల జనసైనికులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజాసీమ

# పిఠాపురంలో ఘనంగా జనసేన యూత్ వింగ్ 'జై కొట్టు' ఆవిష్కరణ

**ప్రత్యేక ఆకర్షణగా.. వేలాది బైకులతో ర్యాలీ**

**జై జనసేన నినాదాలతో మారుమోగిన పిఠాపురం**

**వేడుకలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చిన ప్రత్యేక గీతం, ఏవీలు**

**కోలాహలంగా శ్రీ పవన్ కళ్యాణ్ జన్మదిన కార్యక్రమాలు**

**జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా కేక్ కటింగ్**

పిఠాపురం ప్రజాసీమ

జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం వేదికగా పార్టీ యూత్ వింగ్ 'జై కొట్టు' ఆవిష్కారమైంది. జన సైనికులు, వీర మహిళలు, నాయకుల కోలాహలం నడుమ 'జై కొట్టు' విభాగం మొదలు కావడంతో నవ యువతలో ఆనందోత్సాహాలు వెల్లి విరిశాయి. ఇదే వేదిక నుంచి జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారి చేతుల మీదుగా ఈ వేడుకలను నిర్వహించారు. పిఠాపురం నియోజకవర్గం అంతటా పండగ వాతావరణాన్ని తలపించింది. జన్మదిన వేడుకల్లో జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు, యువత వేల సంఖ్యలో పాల్గొనడంతో పిఠాపురం జనసంద్రమైంది. ఎంతో ఉత్సాహభరిత వాతావరణంలో అభిమానులు ఈ జన్మదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రత్యేక ఆకర్షణగా బైక్ ర్యాలీ'జై కొట్టు' కార్యక్రమంలో పాల్గొనేందుకు కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది యువత ఉత్సాహంగా బైక్ ర్యాలీలుగా బయలుదేరి చిత్రాడకు చేరుకున్నారు. అక్కడి నుంచి అందరూ ఒక్కటై భారీ ర్యాలీగా పిఠాపురంలోని 'జై కొట్టు' ఆవిష్కరణ వేదిక వద్దకు చేరారు . జనసేన జెండాలతో అలంకరించిన వేలాది ద్విచక్ర వాహనాలు, మారుమోగిన "జై జనసేన", 'జై పవన్ కళ్యాణ్' నినాదాల మధ్య ర్యాలీ అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. వేలాది బైకులతో యువత చేసిన ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన యువత ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొని జన్మదిన వేడుకలకు మరింత సందడిని తీసుకొచ్చారు. జనసేన పార్టీపై యువతకు ఉన్న ఆదరణ, నమ్మకాన్ని ఈ భారీ బైక్ ర్యాలీ ప్రతిబింబించింది. పెద్ద సంఖ్యలో యువకులు స్వచ్ఛందంగా పాల్గొని పిఠాపురం చేరుకోవడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. అలరించిన జై కొట్టు థీమ్ సాంగ్ యువజన విభాగానికి "జై కొట్టు" అనే ప్రత్యేక నామకరణం చేశారు. యువతలో ఉత్సాహం, పోరాట స్ఫూర్తి, ఐక్యతను ప్రతిబింబించేలా పిడికిలి బిగించి జై కొట్టే రూపకల్పనతో ప్రత్యేక లోగోను రూపొందించారు. చూడగానే యువతను ఆకర్షించే విధంగా రూపొందిన ఈ లోగో కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపును తీసు కొచ్చింది. అలాగే ప్రత్యేకంగా రూపొం దించిన గీతం యువతను విశేషంగా ఆకట్టుకుంది. "జై జై జై జై జై కొట్టు.జన సైనికుడై కదం తొక్కి కట్టరా జట్టు" అంటూ ఉత్సాహభరితంగా సాగిన ఈ పాట యువతలో కొత్త ఉత్సాహాన్ని, పోరాట స్ఫూర్తిని నింపింది. పాటలోని సందేశం, సంగీతం, దృశ్య రూపకల్పన సమన్వయంగా ఉండటంతో కార్యక్రమం మరింత ఆకర్షణీయంగా మారింది. కార్యక్రమం కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఏవీలు కూడా ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. యువతను ఉత్తేజపరిచే సందేశాలతో రూపొందించిన దృశ్యాలు కార్యక్రమానికి ప్రత్యేక వైభవాన్ని తీసుకొచ్చాయి.కేక్ కట్ చేసిన శ్రీ నాదెండ్ల మనోహర్ పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు, యువత సమక్షంలో శ్రీ నాదెండ్ల మనోహర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ రూరల్ శాసనసభ్యులు శ్రీ పంతం నానాజీ, పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షులు శ్రీ తుమ్మల రామస్వామి, పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే శ్రీ పెండెం దొరబాబు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ శ్రీ తలాటం సత్య, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీమతి చల్లా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు!

పుంగనూరు ప్రజాసీమ :

టాటాఏసీ వాహనం ఆటోను ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు గాయపడిన సంఘటన పట్టణంలోని బాలాజి థియేటర్ వద్ద బుధవారం చోటు చేసుకుంది . పోలీసుల కథనం మేరకు వివరాలు పట్టణంలోని రహమత్ నగర్ కి చెందిన మస్తాన్(32), ఇమ్రాన్(34)లు గుజిరి వ్యాపారం చేసి సాయంత్రం ఇంటికి వస్తుండగా మార్గం మధ్యలోని బాలాజి థియేటర్ వద్దకు రాగానే టాటాఏసి వాహనం ఆటోను ఢీకొంది. ఈప్రమాదంలో మస్తాన్ కు కుడికాలు విరిగింది. ఇమ్రాన్ కు తలకు బలమైన గాయం కావడంతో స్థానికులు గమనించి ఏరియా ఆసుపత్రి కతరలించారు ప్రధమ చికిత్స అనంతరం .పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా పిఠాపురం లో 365 రోజుల "పిక్ '4' క్రాప్ -- క్యాన్సర్ నివారణా" కార్యక్రమానికి శ్రీకారం

పిఠాపురం ప్రజాసీమ

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం శాసనసభ్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని ప్రజాసేవగా మలుస్తూ, ఆయన స్ఫూర్తితో 'ఆరోగ్య పిఠాపురం' లక్ష్యంగా 365 రోజుల "పిక్ '4' క్రాప్ (పవన్ ఇనిషియేటివ్ కేర్ '4' క్యాన్సర్ రీచ్ అవుట్ ప్రోగ్రామ్)" కార్యక్రమాన్ని బుధవారం పిఠాపురం కుమారపురం గోగుల్ గ్రాండ్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్.. పాడా పీడీ డా.ఎన్.వి.శివరాం ప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. డాక్టర్ బుర్రా దివ్య రాజ్ ఆధ్వర్యంలో, డాక్టర్ గన్ని భాస్కరరావు మార్గ దర్శకత్వంలో, డాక్టర్ తరుణ్ పర్యవేక్షణలో పీ4 (జీరో పావర్టీ) భాగస్వామ్యం తో, ఎస్.హెచ్. ఫౌండేషన్, నియో-జి.ఎస్.ఎల్. సంస్థలు ఆసుపత్రులు సంయుక్తంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.....ప్రజాప్రతినిధుల జన్మదిన వేడుకలను కేవలం ఉత్సవాలకే పరిమితం చేయకుండా ఇటువంటి బృహత్తర ప్రజా ఆరోగ్య కార్యక్రమాలుగా మలచడం అభినందనీయమని తెలిపారు. సమాజంలో తీవ్ర ప్రభావం చూపుతున్న క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి పట్ల ప్రజల్లో ముందస్తు అవగాహనపెంపొందించడం, ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకునేలా ప్రోత్సహించడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు.ప్రభుత్వం,యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయం తో పనిచేస్తేనే సంపూర్ణ ఆరోగ్య సమాజం సాధ్యమవుతుందని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమైన వైద్య నిపుణులకు, నిర్వాహకుల కు జేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్రా దివ్య రాజ్ మాట్లాడుతూ.. .రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ "జన్మదినం కేవలం ఒక్క రోజు జరిగే వేడుక మాత్రమే కాదు... ప్రజల కోసం చేసే సేవ మాత్రం నిరంతరం కొనసాగాలనే సంకల్పంతో 'ఆరోగ్య పిఠాపురం' దిశగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. 'పిక్ '4' క్రాప్' ద్వారా ఏడాది పొడవునా పిఠాపురం నియోజకవర్గంలో క్యాన్సర్ పై అవగాహన,నివారణ, ముందస్తు గుర్తింపు లక్ష్యం గా నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ మరియు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించనున్నామన్నారు.అలాగే, పొగాకు, మత్తు పదార్థాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు చేపట్టి, పరీక్షల్లో వ్యాధి లక్షణాలు ఉన్నవారికి రిఫరల్, తదుపరి వైద్య సేవలు, చికిత్స మార్గ దర్శకత్వాన్ని అందజేస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమ ప్రారంభం సందర్భంగా సాధారణ వైద్యం, ఎముకల వైద్యం, స్త్రీ వైద్యం, దంత వైద్యం, క్యాన్సర్ వైద్య నిపుణులతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరం లో అవసరమైన రోగులకు ఉచిత పరీక్షలతో పాటు తక్షణ చికిత్స మరియు మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పిఠాపురం కమిషనర్ రాజేశ్వరరావు ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.





# క్రిస్టియన్ మైనారిటీల సమస్యల పరిష్కారానికి వైకాపా ప్రత్యేక చొరవ

**- క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా కార్యవర్గ సమావేశం**

**- హాజరైన క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు జాన్ వెస్లీ, నిస్సార్ అహ్మద్**

మదనపల్లె (ప్రజాసీమ) :




వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం మదనపల్లెలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ సమన్వయకర్త నిసార్ అహ్మద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.క్రిస్టియన్ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా జరిగిన ఈ సమావేశంలో పార్టీ నాయకులు,మైనారిటీ సెల్ ప్రతినిధులు,వైఎస్సాఆర్ సిపి శ్రేణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రిస్టియన్ మైనారిటీల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని,వాటి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేయడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మైనారిటీ వర్గాల సంక్షేమం,విద్య,ఉపాధి, స్వయం ఉపాధి, సామాజిక భద్రత తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు.మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి మైనారిటీల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని,ఆయన చూపిన సంక్షేమం,సామాజిక న్యాయం,మానవతా విలువలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తుందని నాయకులు పేర్కొన్నారు.పేద క్రైస్తవ కుటుంబాలు,విద్యార్థులు,యువతకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో చేరేలా పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.అనంతరం పార్టీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ మాట్లాడుతూ క్రైస్తవులు విద్యా వైద్య రంగాలలో ఎనలేని సేవలు అందిస్తున్నారని,సమాజంలో వారికి ప్రత్యేక స్థానం ఉందన్నారు.మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండలం,గ్రామ స్థాయిలో క్రిస్టియన్ మైనారిటీ సెల్‌ను మరింత బలోపేతం చేసి,ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని నాయకులు సూచించారు.జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు పాల్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ సమావేశం ద్వారా క్రిస్టియన్ మైనారిటీ సెల్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి,క్రిస్టియన్ సమాజ సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, జగనన్నను రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి,మేధావులు ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఎల్.రఘునాథ రెడ్డి,జిల్లా క్రిస్టియన్ మైనారిటీ కార్యదర్శి రాజేష్,ఎస్.కె ఇర్ఫాన్,షానవాజ్,ఆవుల మల్లికార్జున,క్రిస్టియన్ మైనారిటీ నాయకులు మయూర్ రెడ్డి,మేరీ,రిచర్డ్స్,విజయ్,అజయ్,నాగమణి,అమ్మాజాన్,శ్రీనివాసులు,నాగార్జున నాయుడు,బయ్యా రెడ్డి,నవాజ్ అలీ ఖాన్,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,బొమ్మిశెట్టి మధు,వడిగల శ్రీకాంత్,చరణ్,యూనస్,సాదిక్,జబి,రియాజ్,ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# కడప విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా వెంకట రామాంజనేయులు బాధ్యతల స్వీకరణ

కడప సెప్టెంబర్ 2 (ప్రజాసీమ):



కడప రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ--ఎన్‌సీ)గా ఎన్. వెంకట రామాంజనేయులు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతిపై ఆయన కడపకు బదిలీపై వచ్చారు. ఇంతకుముందు ఇన్‌చార్జి అధికారిగా ఎస్పీ కరిముల్లా షరీఫ్ విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట రామాంజనేయులు మాట్లాడుతూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిధిలో ప్రభుత్వ నిధులు, ప్రజా సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ఆస్తులు, వనరుల దుర్వినియోగం, అక్రమాలు, అవినీతికి సంబంధించి వచ్చే ఫిర్యాదులపై నిబంధనల మేరకు సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా అక్రమంగా పీడీఎస్ బియ్యం తరలింపు, నిల్వ, ఇతర ప్రాంతాలకు తరలించడం వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అక్రమాలు, ప్రజాధన దుర్వినియోగం, విధుల్లో నిర్లక్ష్యం, అవినీతి వంటి అంశాలపై నిఘా కొనసాగిస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తామని చెప్పారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# ఎంపీ మిథున్ రెడ్డిని కలిసిన ఎస్.ఏ.కరీముల్లా కుటుంబ సభ్యులు

మదనపల్లె (ప్రజాసీమ) :

దిశా సమావేశంలో పాల్గొనేందుకు అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లెకి విచ్చేసిన రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని బుధవారం అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్,ఉమ్మడి చిత్తూరు జిల్లా బీఎస్ఎన్ఎల్ అడ్వైజరీ కమిటీ మెంబర్ ఎస్.ఏ కరీముల్లా ఆయన సతీమణి మాజీ కౌన్సిలర్ షేక్ షబానాలు మర్యాదపూర్వకంగా కలిశారు.ముందుగా ఎంపీ వారిని ఆప్యాయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఎస్.ఏ కరీముల్లా మాట్లాడుతూ ఎంపీ మిథున్ రెడ్డి అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడని,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ఎంపీది ప్రత్యేక అనుబంధమన్నారు.ఎంపీ సూచనలు,సలహాలు తనకు రాజకీయంగా ఎంతో దోహదపడుతాయని,త్వరలో జరుగబోవు స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐడిసి మాజీ డైరెక్టర్ దండాల రవి చంద్రారెడ్డి,దిశ మెంబెర్ బి.నాగిరెడ్డి,రఫీ తదితరులు పాల్గొన్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma